క్లుప్తంగా

పంట మార్పిడితో అధిక దిగుబడి



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

మునిపల్లి(అందోల్): పంట మార్పిడితో అధిక దిగుబడి వస్తుందని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తాటిపల్లిలో జనుము విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట దిగుబడి కోసం రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని వ్యవసాయాధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, వట్‌పల్లి ఆత్మకమిటీ చైర్మన్ కచుడి రావు, మాజీ జెడ్పీటీసీలు శ్రీశైలంస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్, డైరెక్టర్ మైపాల్, ఏఈఓలు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులకు ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న మశ్చందర్

నారాయణఖేడ్: మండలంలోని అంబేడ్కర్ భవన్‌లో వివిధ పోటీ పరీక్షల కోసం నిరుద్యోగ యువకులు, అభ్యర్థులు సన్నద్ధమవుతున్నారు. విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో బకాయిలు రూ.15 వేలకు పేరుకుపోయాయి. దీంతో ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. ఈ విషయం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మశ్చందర్ దృష్టికి తెచ్చారు. ఆయన విద్యుత్తు బిల్లుల చెల్లింపులకు రూ.15 వేల చెక్కును గురువారం అభ్యర్థులకు అందజేశారు.

కూలీలకు ఉపాధి కల్పించాలి : ఎంపీడీఓ



మాట్లాడుతున్న ఎంపీడీఓ రమేష్‌బాబు

కల్హేర్(నారాయణఖేడ్): ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీఓ రమేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం కల్హేర్ మండల పరిషత్తులో పంచాయతీ సెక్రటరీలు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, కూలీల హాజరు శాతం పెంచేందుకు అవగాహన కల్పించాలన్నారు. నర్సరీల సంరక్షణ, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, తదితర ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో ఏపీఓ వేణుమాధవ్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కల్హేర్(నారాయణఖేడ్): వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ డి.వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సిర్గాపూర్‌లో వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్స్, ఇన్సూరెన్స్, డాక్యుమెంట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి జాగ్రత్తగా ఉండాలని కోరారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్‌ఐలు మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న సీఈఓ

న్యాల్‌కల్(జహీరాబాద్): అభివృద్ధి పనుల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈఓ జానకిరాంరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తిచేస్తే ఎలాంటి ఇబ్బందులు రావన్నారు. సీఈఓతో పాటు జిల్లా పరిషత్తు పర్యవేక్షకులు సూర్యకాంత్, ఎంపీడీఓ రాజశేఖర్, ఎంపీఓ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం.. విద్యుత్ వైర్లతో పైలం



విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన పశువులు

- అప్రమత్తతతో ప్రమాదాల నివారణ
- తీగలు తెగితే అధికారులకు సమాచారం ఇవ్వండి
- విద్యుత్‌శాఖ డీఈ శ్రీనివాసులు



హత్నూర (సంగారెడ్డి): వర్షాకాలంలో విద్యుత్ వైర్లతో అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాలు నివారించవచ్చు.. ఏమాత్రం నిర్లక్ష్యం వహిస్తే విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.. వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తితే రైతులు, ప్రజలు సొంతంగా మరమ్మతులు చేసుకోవద్దని విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. తెలిసి తెలియక విద్యుత్ వైర్లు మరమ్మతులు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.. వర్షాకాలంలో జరిగే ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాసులు అందించిన వివరాలపై సాక్షి ప్రత్యేక కథనం.

- విద్యుత్ వైర్లు తెగిపడిన, వేలాడుతున్నా.. లూజుగా ఉన్న, ఎక్కువ లోతులో ఉన్న విద్యుత్ తీగలను తాకొద్దు. విద్యుత్‌శాఖ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం ఇవ్వాలి.
- ఇళ్లల్లో విద్యుత్ వైర్లపై బట్టలు ఆరవేయొద్దు.. జీఐ దండెం వైర్లతో విద్యుత్ తీగల్లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడంతో కరెంటు సరఫరా జరిగి విద్యుత్‌షాక్ గురయ్యే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ వైర్లను ఉపయోగించుకోవాలి.
- ఇంటిముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా జరిగే ప్రమాదం ఉంది. విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లకు ఎట్టి పరిస్థితుల్లో బట్టలు రేకులకు తగలకుండా జాగ్రత్త పడాలి.
- పశువుల మేతకు తీసుకెళ్లినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలి.

చట్టరీత్యా నేరం

హత్నూర మండలం కొన్యాల గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం పశువుల కోసం చెరుకు తోటకు వెళ్లిన భార్యాభర్తలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన.. హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామంలో వర్షాకాలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేస్తూ ఇద్దరు రైతులు మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. విద్యుత్ షాక్‌తో ఎన్నో గ్రామాల్లో మూగజీవాలు మృత్యువాత పడ్డ సంఘటనలుగా ఉన్నాయి. అప్రమత్తత తోనే విద్యుత్ ప్రమాదాల నుంచి అధిగమించవచ్చని సూచించారు.

విద్యుత్‌శాఖ అధికారుల ఫోన్ నంబర్లు	
ఎస్ఈ సంగారెడ్డి	- 8712473077
డీఈ జోగిపేట్	- 8712473276
ఏడీఏ జోగిపేట్	- 8712473277
ఏడీఈ నారాయణఖేడ్	- 8712473278
జోగిపేట అకౌంట్స్ ఆఫీసర్	- 8712473279
ఏఈ జోగిపేట్	- 8712473280
ఏఈ అందోల్	- 8712473281
ఎఇపుల్కల్	- 8712473282
ఏఈ హత్నూర	- 871247328
చౌటకూర్	- 8712473284
వట్టిపల్లి	- 8712473285
నారాయణఖేడ్	- 8712473286
మానూర్	- 8712473287
కల్హేర్	- 8712473288
నాగలిగిద్ద	- 8712473290
కంగిటి	- 8712473289
సిర్గాపూర్	- 8712473291
నిజాంపేట్	- 8712473292

- ఇంటికి విద్యుత్ వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో సెల్‌ఫోన్ చార్జర్‌ను ఉపయోగించేటప్పుడు జాగ్రత్త వహించాలి.
- సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి తడిచేతులతో తాకడంతో విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. చేతులు గుడ్డతో తుడుచుకొని స్విచ్ ఆఫ్ చేసి సెల్‌ఫోన్ చార్జింగ్ వైర్‌ను తీయాలి.
- పొరపాటున కరెంట్ షాక్ గురైతే దగ్గరలోని వ్యక్తులు రక్షించాలని ఆత్రుతతో అతడిని ముట్టుకోవద్దు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని కర్ర ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించాలి.
- రైతులు, వినియోగదారులు సొంతంగా కరెంటు పనులు చేసుకుంటూ ప్రాణాలు కోల్పోతున్నారు. విద్యుత్ సిబ్బందితో మరమ్మతులు చేయించుకోవాలి.

సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ

ఎమ్మెల్యే సంజీవరెడ్డి



జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కల్హేర్(నారాయణఖేడ్): రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. గురువారం సిర్గాపూర్ మండలం, బోక్కస్‌గాం పీఏసీఎస్‌లో జీలుగలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు సరిపోయేంత ఎరువులు, విత్తనాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ నూతన్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ గుండు వెంకట్‌రాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మనీష్‌పాటిల్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, బాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్, రాజేందర్ పాటిల్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ బాటలో పయనిద్దాం

నారాయణఖేడ్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చూపిన బటలో నడవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. నాగల్‌గిద్ద మండలంలోని శిఖార్‌ఖానలో గురువారం బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అంబేడ్కర్ పాటుపడిన మహనీయుడన్నారు. అందరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకుందామని చెప్పారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, సహాయ కార్యదర్శి గణపతి, నాయకులు గుండెరావుపటేల్, అబ్దుల్ రహీం, రాజు, అంబేడ్కర్ యువ జన సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం..బుధవారం నిర్వహించిన తనిఖీల్లో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా నలుగురికి రూ. వెయ్యి, నలుగురికి రూ.1500 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

బాలిక అదృశ్యం

సంగారెడ్డి క్రైమ్: బాలిక అదృశ్యమైన సంఘటన పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రమేష్ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన బాలిక బుధవారం బయటకు వెళ్లొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, తెలిసిన బంధువుల వద్ద వెతికినా యువతి ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జోరుగా అక్రమ మట్టి రవాణా



మట్టిని తరలిస్తున్న టిప్పర్

జిన్నారం, (పటాన్‌చెరు): జిన్నారం మండలంలో అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతోంది. మండలంలోని రాళ్లకత్వ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 286లోని ప్రభుత్వభూమి నుంచి కొన్ని నెలలుగా రాత్రింబవళ్లు అక్రమ మట్టి రవాణాకు పాల్పడుతున్నారు. ప్రశ్నించిన వారిపై మట్టి మాఫియా బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

చాల్కిలో యోగా శిబిరం



అవగాహన కల్పిస్తున్న గణపతిరావు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని చాల్కి గ్రామంలో గురువారం యోగా శిబిరం నిర్వహించారు. శిబిరానికి న్యాల్‌కల్ పీహెచ్‌సీ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ గణపతిరావు హాజరై యోగాపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిత్యం కొంత సమయాన్ని యోగా కోసం కేటాయించాలని సూచించారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సదస్సులు

సంగారెడ్డి జోన్: కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో స్పిక్ మేకే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ అంతర్జాతీయ సదస్సులు కొనసాగుతున్నాయి. గురువారం మాస్ట్రో నృత్య ప్రదర్శన నిర్వహించారు. రాధా, కృష్ణుల వేషధారణలో పదర్శన ప్రతి ఒక్కరికి ఆకట్టుకుంది. తన విలక్షణంతో పద్మశ్రీ దాతుక్ రామ్లీ ఇబ్రహీం ఒడిస్సీ శక్తిని ఆధ్యాత్మిక ప్రయాణంగా పునరుద్ధాటించారు. భక్తి, ప్రకృతి, కళాత్మక నైపుణ్యం ప్రదర్శించారు.



కళా ప్రదర్శనను నిర్వహిస్తున్న కళాకారులు

సొంతింటి కల నెరవేరుతోంది..



ఇంటి పనులు ప్రారంభించిన అంజయ్య



భూమిపూజ చేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

రాయికోడ్(అందోల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతోందని జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ అంజయ్య అన్నారు. మండలంలోని శంశోద్దీన్‌పూర్‌లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్1 జాబితాలోని దరఖాస్తుదారులకు మొదటి ప్రాధాన్యతగా ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు విధిగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఎం.షరీఫ్, నాయకులు నర్సింలు, ఆర్ఐ శ్రీకాంత్, ఏఈలు శ్రీనివాస్, సౌమ్య పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మునిపల్లి(అందోల్): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు మాజీ ఎంపీపీ రాంరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్దలోడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజా చేశారు. లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులు మంజూరవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పెద్దలోడి మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్‌కుమార్, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

గోవధశాలలను మూసేయాలి



సీఐకు వినతిపత్రం అందజేస్తున్న రవి

పటాన్‌చెరు టౌన్: రాష్ట్రంలో చట్ట వ్యతిరేకంగా కొనసాగుతున్న గోవధశాలలను తక్షణమే మూసివేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యకారిణి రవి డిమాండ్ చేశారు. గురువారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు, రామచంద్రపురం, అమీన్‌పూర్ తహసీల్దార్లకు, అమీన్‌పూర్ సీఐ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న బక్రీద్ సందర్భంగా హైదరాబాద్‌కు అక్రమంగా లక్షల గోమాతలను తరలిస్తున్నారు. అక్రమంగా గోవులను తరలించి, గోవధ చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో గుర్తింపు పొందిన గోశాలలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. గోవధ నిషేధ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఆయనతో పాటు ప్రఖండ కార్యకారిని రామచంద్రుడు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జగన్‌రెడ్డి, అమీన్‌పూర్ బీజేపీ నాయకుడు కొండలక్ష్మణ్ గుప్తా, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు డ్రైవింగ్.. చర్యలేవీ?



డీఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న వినాయక్

జహీరాబాద్ టౌన్: పట్టణంలో మైనర్లు బైక్‌లు నడపడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని.. అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని గురువారం జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్‌ఆర్‌సీ)జిల్లా అధ్యక్షుడు వినాయక్ పవార్ డీఎస్పీ సైదానాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినాయక్ మాట్లాడుతూ.. లైసెన్స్ లేకుండా మైనర్లు ఇష్టారాజ్యంగా మోటారు బైక్‌లు ర్యాష్‌గా నడుపుతున్నారని అన్నారు. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని ఆందోళన వ్యక్తి చేశారు. యువత మత్తు, జూదానికి బానిసవుతున్నారని, వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్పీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు విష్ణువర్ధన్, వీరేందర్, రాజనర్సింహ్మా, రవీందర్ రాథోడ్, మహేశ్‌లు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన



ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న గ్రామస్తులు

కల్హేర్(నారాయణఖేడ్): తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని బీబీపేట్‌లో గురువారం గ్రామస్తులు ఆందోళన చేశారు. మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చేరుకుని ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. వారం రోజులుగా 1వ, 2వ వార్డులోని కాలనీలో తాగునీరు రావడం లేదని మండిపడ్డారు. నీళ్ల రాకపోవడంతో చెరువులో నుంచి తెచ్చుకుని నిత్యావసరాలు తీర్చుకుంటున్నామని తెలిపారు. తాగునీరు ఒక హ్యాండ్ పంపు నుంచి తెచ్చుకుని దాహార్తి తీర్చుకుంటున్నామని వాపోయారు. సమస్యను అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్య తీర్చాలని కోరారు.

వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రారంభం



మట్టి పరీక్ష కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

జహీరాబాద్ టౌన్: రైతుల జీవనోపాధిని పెంపొందించడానికి కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం మొగుడంపల్లి మండలంలోని గొడిగార్‌పల్లి, గుడ్‌పల్లి, గౌసాబాద్‌లో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సి.వరప్రసాద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడం, వ్యవసాయ సాంకేతికత విస్తరణ కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. వ్యవసాయ శాఖ ఏడీఏ భిక్షపతి ఖరీఫ్ పంటలు, ప్రభుత్వ పథకాల అమలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఎస్ జిల్లా అధిపతి డాక్టర్ సుచిత్ర, ఆర్టికల్చర్ అధికారి పండరి, శాస్త్రవేత్త సేవానాయక్, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మట్టి పరీక్ష కార్డులు, వ్యవసాయ సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ పేకాటరాయుళ్ల అరెస్టు

జహీరాబాద్ టౌన్: పేకాడుతున్న ఏడుగురుని అదుపులోని తీసుకున్నట్లు జహీరాబాద్ రూరల్ ఎస్‌ఐ. సుజీత్ తెలిపారు. మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో పేకాడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం రాత్రి రైడ్ చేశామన్నారు. రెండు ప్రాంతాల్లో పేకాడుతూ ఏడుగురు పట్టుపడ్డారని చెప్పారు. వారిని నుంచి రూ.6,500 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

◆ సీసీ రోడ్లు నిర్మించాలని వినతి

జహీరాబాద్ టౌన్: మున్సిపల్ పరిధిలోని నారాయణనగర్ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని కాలనీ ప్రజలు గురువారం కమిషనర్ ఉమామహేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ముఖ్యలు విశ్వనాథ్ మాట్లాడుతూ.. నారాయణనగర్ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు గడుస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు కనీస వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. కాలనీలో రోడ్లు అధ్వానంగా తయారై కాలినడకన వెళ్లడం కూడా కష్టంగా ఉందన్నారు. హౌసింగ్ బోర్డు నుంచి నారాయణనగర్ వరకు సీసీ రోడ్డు వేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని, శుక్రవారం ఇంజనీర్లకు పంపుతామని చెప్పారని తెలిపారు.

◆ నేడు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

జహీరాబాద్ టౌన్: కోహీర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి సొసైటీలో శుక్రవారం పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రకటనలో తెలిపారు. 40 కిలోల జనుము విత్తనాల బస్తా సబ్సిడీ పోను రూ.2510కి లభిస్తుందన్నారు. అవసరం ఉన్న రైతులు పట్టదార్ పాస్‌పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలు తీసుకుని రావాలని ఆయన కోరారు.

◆ గుమ్మడిదలలో ఆర్డీఓ పర్యటన



జిన్నారం, (పటాన్‌చెరు): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనంబర్ 109లో ఆర్డీఓ రవీందర్ రెడ్డి గురువారం పర్యటించారు. పరిశ్రమలకు కేటాయించిన భూసర్వేలో స్థానిక రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో మాట్లాడుతూ.. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా పరిహారం అందించేలా చూస్తామన్నారు. రైతులు మార్కెట్ ధర అందేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

◆ రోడ్డుకు ఇరువైపులా చెత్త



రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని ఈఎస్‌ఐ ఆస్పత్రి నుంచి భారతినగర్ డివిజన్ మ్యాక్‌సొసైటీ కాలనీకు వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా చెత్త నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై చెత్త కారణంగా ఈప్రాంతం పందులకు నిలయంగా మారింది. పందులు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కారించాలని స్థానికులు కోరుతున్నారు.

◆ జిమ్ నిర్మాణ పనుల పరిశీలన

పటాన్‌చెరు టౌన్: నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ బహిరంగ జిమ్‌ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని రూ.40 లక్షలతో కృషి డిఫెన్స్ కాలనీ, మైత్రి క్రీడామైదానంలో నిర్మిస్తున్న బహిరంగ జిమ్‌ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ జిమ్‌లు వ్యాయామానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి జిమ్‌లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో మైత్రి క్రికెట్‌క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, రవీంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

◆ ఆలయ కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్

నారాయణఖేడ్: పట్టణంలోని చారిత్రక కాశీనాథ్ ఆలయ కమిటీ ఎన్నిక కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈఓ శివరుద్రప్ప గురువారం తెలిపారు. ఆలయ కమిటీలో పని చేసేందుకు ఆసక్తి ఉన్న వారు పది రోజుల్లోపు జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు.

◆ 114వ రోజుకు చేరిన నిరసనలు

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్యారానగర్ డంపింగ్‌యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంతో చేపట్టిన నిరసనలు 114వ రోజుకు చేరుకున్నాయి. నల్లవల్లి గ్రామంలోని దీక్షా శిబిరంలో గురువారం స్థానిక రైతులు, వృద్ధులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు హటావో నల్లవల్లి బచావో అని నినాదాలు చేశారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చర్య సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ ఎరువు దుకాణాల తనిఖీ



జహీరాబాద్ టౌన్: జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో వ్యవసాయ అధికారులు గురువారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోని సాయిబాబా ఫర్టిలైజర్ దుకాణంలో మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, మొగుడంపల్లిలో ఏఓ హుసేనోద్దీన్, చిరాగ్‌పల్లి ఎస్‌ఐ.రాజేందర్‌రెడ్డి దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లలను పరిశీలించారు. సాయిబాబా ఫర్టిలైజర్‌లో ఏఓ లావణ్య కంది విత్తనాల అమ్మకాలపై ఆరా తీశారు. విత్తనాలను బ్లాక్‌లో అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.